

# ఉపాయం

రాఘవయ్యకి నలుగురు జమాజెట్టీల్లాంటి కొడుకులు ఉన్నారు. నలుగురికీ పెళ్ళి - పేరంటాలు - భార్య బ్రతుకుండగానే కానిచ్చేసాడు. బోల్డంత డబ్బు సంపాదించి, లంకంత కొంప కట్టించాడు. ఆ ఊరికెల్లా మోతుబరీ, పెద్ద బంగళా కట్టించిన ఘనుడూ అయ్యాడు రాఘవయ్య! రాఘవయ్యంటే ఆ ఊరి వారందరికీ గౌరవం, అభిమానం! అతనికి ప్రియమిత్రుడు నరహరి. మాంచి సలహాదారు కూడా!

అయితే, వయసు పైబడి, రాబడి తగ్గి యింటికి ఎటువంటి సంరక్షణా కల్పించలేకపోతున్నాడు రాఘవయ్య. పిల్లలేమో పెళ్ళాల కొంగుపట్టుకు తిరగటం, తననీ, యింటినీ పట్టించుకోకపోవటం, తాము సంపాదించే సంపాదనను జులాయిగా ఖర్చు చేయటం చూసి, అడిగితే— "యింతోటి మా సంపాదనా మా ఖర్చులకే సరిపోవటం లేదు, యింక నీకూ, ఈ యింటి బాగోగులకూ, రిపేర్లకూ మేమేం ఖర్చు పెట్టగలం!'' అంటూంటారు.

కొడుకులూ చెప్పు చేతల్లో లేరు; కోడళ్ళూ చెప్పు చేతుల్లో లేరు. మనవలూ, మనవరాళ్ళూ యింక చెప్పనవసరం లేదు; అసలే విప్పించుకోరు. తనకు ఏం కావాలన్నా మందులు కావాలన్నా తానే వెళ్ళి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. "యింకానయం, పూటకింతే తిండి పారేస్తున్నారు వంతులు పోక!'' అనుకుంటూంటాడు రాఘవయ్య అస్తమాను మనసులో.

ఒకసారి, "నరహరీ, నాకే విషయంలోనూ బాధగా లేదు; అంతగా పట్టించుకోటమూ లేదు కానీ, ఈ యింటిని నేనూ, నా భార్యా జీవితం అంతే పణంగా పెట్టి, పూర్తి డబ్బు ఖర్చుచేసి, జీవితం నందనవనంలా ఉండాలని యింత పెద్ద యిల్లు కట్టించాం. కానీ, పాపం - నా భార్య అనుభవించకుండానే ఆదిలోనే కన్ను మూసి

శ్రీమతి జి. రామలక్ష్మి, హైదరాబాద్

నది. రోజులూ - ఏళ్ళూ గడవగా నా వయను డిగి, ఈ యిల్లు 'భూత్ బంగళా' లా తయారయి ంది. కొడుకులూ, కోడళ్ళూ పట్టించుకోటం లేదు- నాకు అదే బాధగా ఉంది. మళ్ళీ ఈ యింటిని సున్నాలతో, రంగులతో, కళ కళలా డుతూ అందంగా చూస్తానా- అని ఉందనుకో!'' అంటూ రాఘవయ్య బాధపడ్డాడు.

నరహరి ఆలోచించి, ఒక 'ఉపాయం' చెప్పాడు రాఘవయ్యకు. ముందు కొంత సందేహిం చినా 'అలాగే' అన్నాడు.

ఆ మరునాడు అందర్నీ పిలిచీ, 'నేను వృద్ధుడ్ని అయ్యాను. యింకెంత కాలమో ఉండ బోను. కాబట్టి ఓ నిర్ణయానికి వచ్చి, మీకు మీమీ వాటాలు వేరు వేరుగా యిచ్చి, కాపురాలు వేరువే రుగా పెట్టించేయాలనుకుంటున్నా. ఎవరి వాటాల్లో వారు వుంటూ విడివిడిగా వండుకు తింటూనే - ఇప్పుడే కాదు, నా అనంతరము కూడా- ఇదే యింట్లో కలిసి మెలిసి ఉండండి! ఏమంటారు?'' అన్నాడు రాఘవయ్య. అది విం టం తడవుగా, ''సరే నాన్నా మేమే అలా అందాం అనుకున్నాము కానీ, మీరు బాధపడతారని ఊరుకున్నాం'' అంటూ ఒక్కొక్కరే కొడుకు - కోడళ్ళూ వచ్చి, కాళ్ళకు నమస్కారం చేసి నవ్వుకుంటూ, సంతోషంగా ఎవరి గదుల్లోకి వారు వెళ్ళిపోయారు. 'అమ్మయ్య' అని మన సులో రాఘవయ్య నవ్వుకున్నాడు.

ఎవరివాటాల్లో వారు కాపురాలు మొదలు పెట్టారు. అతి త్వరలోనే యింటిపై, వాటాపై, మోజు పుట్టి రంగులు వేయించుకుని, హంగులు చూపించుకున్నారు. ఒక్కొరొక్కరే యింటికి వేయించిన రంగులు పూర్తయి, అందంగా తయా రయింది బంగళా! రాఘవయ్యని యింకా అభిమా నంగా చూసుకోసాగారు- కొడుకులూ, కోడళ్ళూ! తమ మనసులోని మాట నెరవేర్చా డని వారనుకున్నారు, తన కోరిక ఈ విధంగా తీరిందని 'నాది' అనే సరికి ప్రతివారికీ ఎంత స్వార్థం, ఎంతో తపన ఏర్పడుతుందో రాఘ వయ్య చూడగలిగాడు.

